క్లుప్తంగా

అడ్తి అసోసియేషన్‌కు అభినందన



మార్కెట్ అడ్తి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : సూర్యాపేటలో నూతనంగా ఎన్నికైన అగ్రికల్చర్ మార్కెట్ అడ్తి అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తూడి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు సోమ సోమేశ్వరరావు, ఇమ్మడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల రవికుమార్, సహాయ కార్యదర్శి బోనగిరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల నరసింహారావు, గుమస్తా కొదమనూరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

నీళ్లు విడుదల చేయాలి

అర్వపల్లి : వానాకాలం సీజన్‌కు సంబంధించి గోదావరి జలాలను వెంటనే విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని పూలే-అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ఈ సీజన్ మొదలై రెండు నెలలు దాటినా ఇంత వరకు ఎస్సారెస్పీ రెండోదశ ద్వారా గోదావరి జలాలను విడుదల చేయలేదని చెప్పారు.

ధ్యానంతో ప్రశాంతత

అర్వపల్లి : ధ్యానంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని సూర్యాపేట హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ సెంటర్ ఇన్‌చార్జి ఎం.వెంకటరంగారావు పేర్కొన్నారు. అర్వపల్లిలోని ధ్యాన శిక్షణ కేంద్రంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామచంద్రవిషన్‌ల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత యోగా ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఇక్కడి కేంద్రంలో ఉచిత శిక్షణ ఉంటుందని చెప్పారు. ప్రజలు ఈ శిక్షణను వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అభ్యాసకులు వనం రమేష్, మేకల సత్యనారాయణ, మనుబోతుల వీరయ్య, ఉమ, డి.సతీష్, అలువాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జయంతిని అధికారికంగా నిర్వహించాలి

తిరుమలగిరి: సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గిలకత్తుల రమేష్ గౌడ్ కోరారు. ఆదివారం ఆయన తిరుమలగిరిలో మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించారని చెప్పారు.

శాంతి కల్యాణం



శాంతి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శ్రావణమాసంను పురస్కరించుకొని ఆదివారం శాంతి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, రామకృష్ణచక్రవర్తి, భక్తులు పాల్గొన్నారు.

నేడు 'ఆల్బెండజోల్' పంపిణీ

అర్వపల్లి : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం జరిగే ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి మండల వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు చెందిన 1 నుంచి 19 ఏళ్లలోపు 2,500 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా 41 వైద్య టీంలు, 96 మంది సిబ్బంది ఈ మాత్రల పంపిణీలో పాల్గొననున్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

కోదాడరూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని టీపీసీసీ సభ్యుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, వేనేపల్లి శ్రీనివాసరావు, మహేంద్రకుమార్, జానకిరాం రెడ్డి, శ్రీనివాసరావు, కృష్ణయ్య, ఖలీల్, విశ్వజ్ఞచారి, కళ్యాణ్, సతీష్, గోపి పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణరెడ్డి

ఊరూరా బోనాల పండుగ

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పుచప్పుళ్లతో ర్యాలీగా గ్రామ దేవతల ఆలయాల వద్దకు చేరుకున్నారు. ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట : ఊర ముత్యాలమ్మ ఆలయం వద్దకు బోనాలతో వెళ్తున్న మహిళలు



తుంగతుర్తి : కొత్తగూడెంలో బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న మహిళలు



తిరుమలగిరి : అనంతారంలో..



సూర్యాపేట : ఊర ముత్యాలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



సూర్యాపేట : కోట మైసమ్మ ఆలయంలో సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి



సూర్యాపేట : ఊర ముత్యాలమ్మ ఆలయంలో రమేష్‌రెడ్డి దంపతులు



సూర్యాపేట : ఊర ముత్యాలమ్మ ఆలయం వద్ద భక్తులు..



మద్దిరాల : చందుపట్లలో బోనాలతో వెళ్తున్న మహిళలు



పెన్‌పహాడ్ : అనాజీపురంలో బోనాల వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు



ఆత్మకూర్(ఎస్) : మిద్దనపల్లిలో..



ఆత్మకూర్(ఎస్) : ముక్కుడుదేవులపల్లిలో..



ఆత్మకూర్(ఎస్) : తుమ్మలపెన్‌పహాడ్‌లో..



తుంగతుర్తి : అన్నారంలో..



నూతనకల్ : చిల్పకుంట్లలో..



అర్వపల్లి : కోడూరులో..



నాగారం : వర్ధమానుకోటలో..



నాగారం : పస్తాలలో..

మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి పరామర్శ



తుంగతుర్తిలో మాజీ మంత్రి దామోదర్‌రెడ్డిని కలిసిన నాగన్న గౌడ్, బాలకృష్ణ, తదితరులు

తుంగతుర్తి : మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని తుంగతుర్తిలోని ఆయన నివాసంలో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ నాగన్న గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. దామోదర్‌రెడ్డికి గత కొంతకాలంగా అస్వస్థతగా ఉంటుండటంతో ఆయనను పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీకి తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివరాత్రి గోపి, ఆలకుంట్ల శ్రీను, ఆలకుంట్ల వెంకన్న, కొడిదల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గిరిజనుల సంస్కృతికి ప్రతీక 'తీజ్'

సూర్యాపేట : గిరిజన ఆడపిల్లలు ఎంతో పవిత్రంగా జరుపుకుకే తీజ్ పండుగ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని సూర్యాపేట మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బాలెంల ఆవాసం రేఖ్యతండాలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పెళ్లికాని యువతులు ప్రతిరోజు మూడు పూటలు వెదురు బుట్టల్లో ఉన్న గోధుమలకు నీళ్లు జల్లి ఎంతో భక్తి శ్రద్ధలతో తీజ్ (గోధుమ మొక్కలను) దేవతలను ఆరాధిస్తారని అన్నారు. లంబాడీలు చెట్టు, పుట్టతో పాటు ప్రకృతిని ఆరాధిస్తారని తెలిపారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చాగోని సంతోష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మామిడి తిరుమలేశ్, మాజీ వార్డు సభ్యులు లకావత్ మున్నా నాయక్ పాల్గొన్నారు.



తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న జీడి భిక్షం

'చలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తుంగతుర్తి : ఈ నెల 12న మేడ్చల్‌లోని నిమ్మల కన్వెన్షన్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో జరిగే హలో ముదిరాజ్.. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కోల కరుణాకర్ ముదిరాజ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని రామాలయం ప్రాంగణంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొండ కిరణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని కోరారు. పండుగ సాయన్న వర్ధంతి, జయంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పండుగ సాయన్న జిల్లాగా గుర్తించాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో ముదిరాజులకు సీట్లు కేటాయించాలని, నీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈదుల అనంతరాజు, పసునూరి సాయి, కొండ పరశు, కొండ రవి, పులుగుజ్జ మహేష్, వెలుగు సాయి, బచ్చల నాగరాజు, బచ్చల సందీప్, బోళ్ల అజయ్, సాయి, పులుగుజ్జ పుల్లయ్య పాల్గొన్నారు.

14 నుంచి దండుమైసమ్మ ఆలయ ఉత్సవాలు

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం, బోనాల పండుగ కరపత్రాలను ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి మాట్లాడారు. 14 నుంచి 17 వరకు జరిగే ఆలయ ఉత్సవాల్లో నెమ్మికల్‌తో పాటు పరిసర గ్రామాల భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలు ఈఓ కుశలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పచ్చిపాల వెంకన్న, దండుమైసమ్మ దేవాలయ కమిటీ డైరెక్టర్లు ఎరుకల సర్వయ్య, జంగ బాలరాజు, మోరపాక రాజు, రేణిగుంట్ల సునీత, పుష్పాల శీను, గోపగాని లక్ష్మి, పేరం శ్రీనివాస్, కాసర్ల రాంరెడ్డి, వీరబోయిన రేణుక, చెరుకుపల్లి రాంబాబు, బోర రాంమల్లు, బొడ్డుపల్లి విజయలక్ష్మి, మోరుపాక లచ్చయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దండుమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు

వైభవంగా ఫలహార బండ్ల ఊరేగింపు





తిరుమలగిరి : తాటిపాముల గ్రామంలో ఊరేగింపులో పాల్గొన్న ఫలహార బండ్లు



ఊరేగింపుగా తీసుకెళ్తున్న ట్రాక్టర్..

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో ఆదివారం ఫలహార బండ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లను అందంగా అలంకరించి బొడ్రాయి బజార్, హనుమాన్ బజార్, కొత్త బస్టాండ్, అంబేద్కర్ బజార్, చర్చి కాలనీ, ముత్యాలమ్మ దేవాలయం, పాత బస్టాండ్, బయన్న దేవాలయం తదితర వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు.

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో మారెమ్మ పండుగ (బండ్ల పండుగ)ను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎడ్లబండ్లను, ఎడ్లను, ట్రాక్టర్లను అందంగా అలంకరించి కోలాటాలతో, డప్పుచప్పుళ్లతో గ్రామంలో వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మారెమ్మ దేవాలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మారెమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.



నాగారం : వర్ధమానుకోటలో బండ్ల ఊరేగింపు..

ఇందిరమ్మ ఇళ్ల పనులకు శంకుస్థాపన

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల పనులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు ఇళ్లు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే నిరుపేదలకు సొంతింటి కలను నెరవేరుస్తోందని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, ఫ్రీ బస్సు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట రాములు, గంట సింహాద్రి, బుర్ర సత్తయ్య, ఆకుల ప్రతాప్, జక్కలి నరేష్, గంట సోమన్న, ఆకుల నాగయ్య, సుదర్శన్, సతీష్, వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న నాయకులు

అనాథ పిల్లలకు రూ.10వేల ఆర్థికసాయం

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తడకమల్ల వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. వెంకన్న భార్య రాములమ్మ కూడా మూడు సంవత్సరాల క్రితమే మృతి చెందింది. దీంతో వారి ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా మారి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వారికి మండల కేంద్రానికి చెందిన ఎన్నారై పెద్దబోయిన అరుణ్ కుమార్ రూ.10వేల ఆర్థికసాయం పంపించారు. ఆ నగదును ఆదివారం అరుణ్ మిత్రబృందం ఆధ్వర్యంలో అనాథ ఆడపిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో పెద్దబోయిన అజయ్ కుమార్, సతీష్, గోపగాని రమేష్ గౌడ్, గోపగాని శ్రీను, తడకమల్ల రవికుమార్, బొజ్జ సాయి కిరణ్, పోలేపల్లి అశోక్, కటకం లోకేష్, శివ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న అరుణ్ మిత్రులు

పాలెల్లి పుల్లయ్యకు నివాళి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మడల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పాలెల్లి పుల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం పార్టీ నాయకులు నివాళులర్పించారు. పుల్లయ్య మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, నాయకులు ఎల్లంల అవిలయ్య, శిగ వెంకన్న, బొల్లం జానయ్య, కె.నాగరాజు, బి.వెంకన్న, మద్దె రాజయ్య, ఎల్లంల నరేష్, బొల్లం గోపయ్య తదితరులు ఉన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

అర్వపల్లి : 2025–26 సంవత్సరానికి గాను జూన్ 5 వరకు కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి సంబంధిత ఏఈఓల వద్ద దరఖాస్తు చేసుకోవాలని ఏఓ పి.గణేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని వారు కూడా ప్రస్తుతం చేసుకోవచ్చని సూచించారు.

నాగారం : మండలంలో 2025 జూన్ 5లోపు పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 12వ తేదీలోపు 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు తమ క్లస్టర్ పరిధిలో ఉన్న ఏఈఓలకు దరఖాస్తులు అందించాలని తెలిపారు. దరఖాస్తు ఫారంతో పాటు రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను జతపరచాలని సూచించారు. ఆయనతో పాటు ఏఈఓలు సాయిరాజ్, శ్రీనివాస్, సంధ్య ఉన్నారు.

మద్దిరాల : రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మద్దిరాల మండల వ్యవసాయ అధికారి అనిషా రూహి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5వ తేదీలోపు పట్టా అయిన రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్‌లను దరఖాస్తు ఫారంతో జత చేసి స్థానిక రైతు వేదికల్లో అందజేయాలని సూచించారు.

పెన్‌పహాడ్ : నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకం పొందిన రైతులు ప్రభుత్వం అందించే రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ ఆదివారం తెలిపారు. రైతు బీమాకు 18 నుంచి 59ఏళ్ల వయస్సు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.